వార్డు నంబర్ 58	ములగాడ ఎస్సీ కాలనీలో గెడ్డ నిర్మాణం: రూ 58.50 లక్షలు	చిన్న ములగాడ నుంచి ఎస్సీకాలనీ వరకు.. రూ. 48 లక్షలు	గుల్లపాలెం నుంచి దిగువ ప్రాంతం వరకు.. రూ 48 లక్షలు	శ్రీరామ్‌నగర్ నుంచి దిగువ ప్రాంతం వరకు.. రూ 48.50 లక్షలు	రామ్‌నగర్ నుంచి దిగువ ప్రాంతం వరకు.. రూ 42.80 లక్షలు

గెడ్డలకు మోక్షం



నాడు

ఎక్కడికక్కడే నిలిచిన మురుగు.. శిథిలమైన కాలువలు దర్శనమిచ్చేవి. మురుగు నిలిచిపోయి దోమలు విజృంభించేవి. దోమలతో కంటి మీద కునుకు లేకుండా గడిపేవారు. దుర్వాసనతో తిన్నది కూడ సహించే పరిస్థితి ఉండేది కాదు. ఇక వర్షాలు వస్తే ఆయా ప్రాంతాల వారికే వణుకు పుట్టేది. వరద నీరు ఇళ్లలోకి చేరి ఇబ్బందులు పడేవారు.

నేడు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసింది. నివాస ప్రాంతాల్లో కాలువలు, డ్రెన్లు అభివృద్ధి చేసింది. ప్రమాదకరంగా మారిన గెడ్డలకు మోక్షం లభించింది. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకొని గెడ్డల రూపు రేఖలు మార్చింది. మురుగు, వరద నీరు సాఫీగా దిగవకు పోయేలా నూతనంగా కాల్వలు నిర్మించింది. దీంతో ప్రజలు తమ కష్టాలు తొలగాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- అధ్వాన స్థితి నుంచి ఆధునికీకరణ
- జీవీఎంసీ నిధులతో అభివృద్ధి
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు
- ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న స్థానిక నివాసీయులు

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డులోని పలు గెడ్డలు అభివృద్ధికి నోచుకున్నాయి. ములగాడ ఎస్సీ కాలనీలో సాధారణంగా ఉన్న గెడ్డను రూ.58.50 లక్షలతో ఆధునికీకరించారు. దశాబ్దాల కిందట ఈ గెడ్డ శిథిలమై ప్రమాదకర స్థితికి చేరుకుంది. వర్షాలకు గెడ్డ పైభాగం క్రమేపీ కుచించుకుపోయింది. నేడు ఈ గెడ్డను సుందరంగా తీర్చిదిద్దారు. వార్డులో చాలా ప్రాంతాలు దిగువ భాగంలో ఉన్నాయి. భారీ వర్షాలు వచ్చేటప్పుడు ఎగువ ప్రాంతాల నుంచి కాలువలు, గెడ్డల ద్వారా వచ్చే **మురుగు,వర్షపు నీరు దిగువ ప్రాంతంలో ఉన్న ములగాడ, ములగాడ విలేజ్,గుల్లలపాలెం,శ్రీహరిపురం,రామ్‌నగర్,శ్రీరామ్‌నగర్,పాత్రుడుపాలెం,** ములగాడ ఎస్సీకాలనీ తదితర ప్రాంతాల్లో నిలిచిపోవడమే కాకుండా నీరు ఇళ్లలోకి చేరేది. దీంతో ఆయా ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. నేడు ఆ పరిస్థితి లేదు.గడిచిన రెండేళ్లలో ఈ వార్డులో కోట్ల రూపాయిలతో గెడ్డల ఆధునికీకరణ,కొత్తగా గెడ్డలు,పెద్ద కాలువల నిర్మాణం చేపట్టారు. భారీ వర్షాలు వచ్చినా దిగువ ప్రాంత వాసులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి చేశారు. దీంతో ఆయా ప్రాంత వాసులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



నేడు : గొల్లలపాలెంలో కొత్తగా నిర్మించిన సీసీ కాలువ



నాడు: ములగాడ విలేజ్ ప్రాంతంలో మట్టితో ఉన్న కాలువ



నేడు: ములగాడ విలేజ్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన గెడ్డ

ఇబ్బందులు తప్పాయి



భారీ వర్షాలు కురిసినప్పుడు ఎగువ ప్రాంతాల నుంచి గెడ్డల ద్వారా మా ప్రాంతాల్లోకి మురుగునీరు వచ్చేంది. ఆ సమయంలో చాలా ఇబ్బందులు పడేవాళ్లం. నేడు మా ప్రాంతాల్లో గెడ్డలను ఆధునికీకరించారు. మరి కొన్ని చోట్ల కొత్త గెడ్డలు నిర్మించడంతో నేడు ఆ సమస్య లేదు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

– అప్పలరెడ్డి, పిలకవానిపాలెం

సమస్య పరిష్కరించారు



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌బాబు మా ప్రాంతానికి వచ్చారు. అప్పుడు అధ్వానంగా ఉన్న గుల్లలపాలెం గెడ్డ పరిస్థితిని వివరించాం. ఆయన స్వయంగా పరిశీలించారు. దీంతో అతను చొరవ తీసుకుని అధికారులతో మాట్లాడి గెడ్డ నిర్మించి మా సమస్య పరిష్కరించారు.

– రమణమ్మ, పాత్రుడుపాలెం

మురుగు బాధలు లేవు



భారీ వర్షాలు వచ్చినప్పుడు రామ్‌నగర్ దిగువ ప్రాంతంలో గెడ్డ పొంగి మురుగు నీరు రోడ్డుపైకి, ఇళ్లలోకి వచ్చేది. నేడు ఆ పరిస్థితి లేదు. ఇక్కడ గెడ్డను ఆధునికీకరించడంతో పాటు ఎప్పటికప్పుడు గెడ్డను పరిశుభ్రం చేస్తుండడంతో మురుగు ప్రవహం సాఫీగా సాగుతోంది. ఇప్పుడు మురుగు బాధలు తప్పాయి.

– అబ్దుల్, శ్రీహరిపురం

వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి



నియోజక వర్గం పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రామ్‌నగర్,శ్రీరామ్‌నగర్,గుల్లలపాలెం ప్రాంతాల్లో తిరిగినప్పుడు ఆ ప్రాంత ప్రజలు గెడ్డ సమస్యలు వివరించారు. అధికారులతో మాట్లాడి కోట్ల రూపాయలతో గెడ్డల నిర్మాణం చేపట్టాం.

– ఆడారి ఆనంద్‌కుమార్,
వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త

క్లుప్తంగా

కౌశల్ పోటీల విజేతలు వీరే..



విజేతలతో నిర్వాహకులు

విశాఖ విద్య : కౌశల్–2023 జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ మేరకు బుధవారం కౌశల్ కో–ఆర్డినేటర్ పి.త్రినాథమూర్తి జిల్లా విజేతలను ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ప్రతిభాన్వేషణ వెలికితీసే క్రమంలో కౌశల్ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కప్పరాడ జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానం. పెదనరవ బీసీ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులు రెండో స్థానం, పెందుర్తి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు మూడో స్థానంలో నిలిచారు. పోస్టర్ ప్రజెంటేషన్‌లో మొదటి స్థానంలో కె.హరికోమల(చిట్టివలస జెడ్పీ స్కూల్), రెండో స్థానంలో ఎస్.ఎస్.లింకేష్ (బీసీ వెల్ఫేర్ స్కూల్ పెదనరవ), మూడో స్థానంలో సీహెచ్.ధనలక్ష్మి(చిట్టివలస జెడ్పీ స్కూల్) ఎంపిక య్యారు. ఈ మేరకు విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. రాష్ట్ర అకడమిక్ కో–ఆర్డినేటర్‌గా శ్రీనివాసరావు పోటీలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కో–ఆర్డినేటర్ ఎస్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నృత్య ప్రదర్శనలో నరవ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

గోపాలపట్నం: నరవలోని విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఏయూ కెమిస్ట్రీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డి. కిశోర్ బాబు, జియోన్ చర్చి మినిస్ట్రీ పాస్టర్లు జీడీ బాబు, మాథ్యూ చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిశోర్ బాబు మాట్లాడుతూ శాంతిని ప్రబోధించే శాంతి దూత జీసస్ అని కొనియాడారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం విద్యార్థులు క్రీస్తును స్తుతిస్తూ పాటలు , డ్యాన్సులు వేసి అలరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ పట్నాయక్ విద్యార్థులను అభినందించారు.

షిప్‌యార్డ్‌లో క్రిస్మస్ వేడుకలు

సింధియా: హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లోని ఇంజినీరింగ్ విభాగంలో బుధవారం క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మణికుమార్ ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో షిప్‌యార్డ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సదాశివరావు పాల్గొని కేక్ కట్ చేసి కార్మికులందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉద్యోగులంతా సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ బోసు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అనిల్, ఇతర కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సందడిగా నాయీ బ్రాహ్మణుల వనసమారాధన

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో నాయీ బ్రాహ్మణులకు సామాజిక భవనం ఏర్పాటుకు పాలకులు చొరవ చూపాలని మల్కాపురం ప్రాంత నాయీ బ్రాహ్మణుల సంఘం గౌరవ అధ్యక్షుడు చల్లపల్లి అప్పలరాజు అన్నారు. పారిశ్రామిక ప్రాంత నాయీ బ్రాహ్మణుల వన భోజనం కార్యక్రమం బుధవారం సందడిగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పభుత్వం తమ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారిని ఆదరిస్తోందన్నారు. అలాగే తమలో ఉన్నత చదువుకున్న వారికి ఉపాధి కల్పించాలని కోరారు.

కేవీ-2లో అట్టహాసంగా క్రీడా వార్షికోత్సవం



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న అతిథులు

కంచరపాలెం: స్థానిక కంచరపాలెంలోని కేంద్రీయ విద్యాలయం–2లో బుధవారం 38వ క్రీడా వార్షికోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐఎన్ఎస్ శాతవాహన కమెండర్ నామిని, ఐఎన్ఎస్ శాతవాహన కమాండర్ శశిరేఖ బెహర్ క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యం కోసం క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడా పోటీలు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు బనానా రేసు, డ్రిల్స్, యోగా, పిరమిడ్లు, మార్చ్‌ఫాస్ట్, పలు క్రీడా విన్యాసాలు ప్రదర్శించారు. విజేతలకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కేవీఎస్‌రామశాస్త్రి, విశ్రాంత ప్రిన్సిపాల్ సీవీ నరసింహం, బి.రామచంద్రరావు, బాలాజీ, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మల్కాపురం: మల్కాపురం సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లలో వార్షిక మరమ్మతులు చేపడుతున్న కారణంగా పలు ప్రాంతాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని జోన్– ఈఈ బి.కె.నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీజీవీధి,జాలరివీధి,హరిజనవీధి,పల్లివీధి,ఇండస్ట్రియల్‌కాలనీ,శెట్టిబలిజవీధి,ఇండస్ట్రియల్‌కాలనీ–2 ఏరియా,నగరాలవీధి,రజకవీధి తదితర ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

నేటి నుంచి క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు

- క్రీడాకారులకు టీ షర్టులు అందించిన ఆడారి ఆనంద్‌కుమార్



క్రీడాకారులతో ఆనంద్‌కుమార్, కార్పొరేటర్ సురేష్

మల్కాపురం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతంలో జింక్, షిప్‌యార్డ్ క్రీడా మైదానాల వద్ద గురువారం నుంచి క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే నెల 7వ తేదీ వరకు నిర్వహించే ఈ లీగ్ మ్యాచ్‌లలో పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ వార్డుల నుంచి సుమారు 2 వేల మంది క్రీడాకారులు పాల్గొనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మ ముద్రించిన టీ షర్ట్‌లను బుధవారం సాయంత్రం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఆయన అందించారు. 60, 59, 61 వార్డుల నుంచి హాజరుకానున్న క్రీడాకారులకు కార్పొరేటర్లు పి.వి.సురేష్, పుర్రె పూర్ణశ్రీయాదవ్, కొణతాల సుధ దగ్గరుండి ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా టీ షర్ట్‌లు అందించారు.

ఆంధ్ర కురియన్.. ఆడారి తులసీరావు

- ఆయన సేవలు చిరస్మరణీయం
- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- ఘనంగా విగ్రహ ప్రతిష్ట పూజలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఆడారి

అక్కిరెడ్డిపాలెం: ఆంధ్రప్రదేశ్ క్షీర విప్లవ పితామహుడు, ఆంధ్ర కురియన్, పాడి రైతుల పెన్నిధి ఆడారి తులసీరావు అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. 35 సంవత్సరాలు ఏకధాటిగా విశాఖ డెయిరీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆయన భౌతికంగా మన మధ్య లేకున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారన్నారు. డెయిరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆడారి తులసీరావు 15 అడుగుల కాంస్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాడి రైతుల జీవితాలలో వెలుగు నింపిన విశాఖ డెయిరీ సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, డెయిరీ బోర్డు డైరెక్టర్లు, ఉమ్మడి జిల్లాల్లోని పాల సంస్థల అధ్యక్షులు, పాల కవర్గాలు, పాడి రైతులు, తులసీరావు అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత సీఎం జగన్



బుక్‌లెట్స్ వైఎస్సార్‌సీపీ నాయకులు ఆల్ఫా కృష్ణ, అంగ రామ్‌ప్రసాద్ తదితరులు

మల్కాపురం: కుల, మత, రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రాతిపదికగా పేదలకు పథకాలు అందించిన సంక్షేమ ప్రదాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నేత ఆల్ఫా కృష్ణ అన్నారు. ఇలాంటి వ్యక్తి మళ్లీ ముఖ్యమంత్రి అయితే పేదలకు మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. 58వ వార్డు ఉప్పరకాలనీ సచివాలయ పరిధిలో పశ్చిమ క్లస్టర్–2 అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సచివాలయ పరిధిలో వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులు అందుకున్న మొత్తాన్ని సూచిస్తూ ఏర్పాటు చేసిన డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ వార్డు నాయకులు శ్రీనివాసరాజు (పాడుగు రాజు), వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు డైరెక్టర్ చుక్క వరలక్ష్మి, ధర్మాల వేణుగోపాలరెడ్డి, అప్పలరెడ్డి, సుబ్బలక్ష్మి, కాశీ, చిన్న సత్యనారాయణరెడ్డి, కోటా కృష్ణ, సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో రికార్డుల పరిశీలన

గోపాలపట్నం: గోపాలపట్నం శాఖా గ్రంథాలయాన్ని విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌సీహెచ్ వెంకటరావు బుధవారం సందర్శించారు. గ్రంథాలయంలోని పలు రికార్డులు పరిశీలించారు. పౌర సేవలు ఏవిధంగా అందుతున్నాయో ఆరా తీశారు. పాఠకులతో నేరుగా మాట్లాడారు. గ్రంథాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయాధికారి నరసింహం పాల్గొన్నారు.

సాగు పద్ధతులపై అవగాహన



పోస్టర్ విడుదల చేస్తున్న నిర్వాహకులు

విశాఖ విద్య: మర్రిపాలెం రైతుబజార్‌లో వినియోగదారుల ఫోరం జిల్లా చైర్మన్ మర్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం వినియోగదారుల సదస్సు నిర్వహించారు. వినియోగదారుల హక్కుల గురించి వివరించారు. రైతులు విత్తనాల వినియోగం, పురుగుమందుల వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. బిల్లు తీసుకోవాలని.. తద్వారా నష్టపోయినప్పుడు పరిహారం పొందడానికి వీలుంటుందని రైతులకు సూచించారు. రైతు బజార్ ఎస్టేట్ అధికారి కొమ్మనాపల్లి వరహాలు, సహాయకుడు కె. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.